నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 27, అక్టోబర్ 2023 | పేజీలు: 04



# సీఎం ప్రజా ఆశీర్వాద సభ జనసంద్రం

## గులాబీమయమైన అచ్చంపేట

- ఆట పాటలతో హోరెత్తించిన ఏపూరి సోమన్న
- అదిరిపోయిన గులాబీ జెండలే.. రామక్క సింగర్ టీమ్ పర్ఫార్మెన్స్
- 80వేల మందితో సభ సక్సెస్: గులాబీ నేతలు
- మా అచ్చంపేట నియోజకవర్గంపై మీ చల్లని చూపు పెట్టండి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు..

2లో..






# ఏపూరి సోమన్న ఆటాపాట

## చిందేసిన గులాబీ నేతలు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 26:

**అచ్చంపేట పట్టణంలో** గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గ ప్రజలు తండోపతండాలుగా తరలి రావడం జరిగింది. ప్రజలను ఉత్తేజపరచడానికి ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న తన ఆటపాటల పలువురిని మిగతా 2లో..





## సీఎం ప్రజా ఆశీర్వాద సభ

# జనసంద్రం







**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 26:**

అచ్చంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు వచ్చిన సంద ర్భంగా నియోజకవర్గం నుండి నలుమూలల రావడం పట్ల గులాబీ మయం, జనసంద్రంగా కనిపించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడు తూ.. అచ్చంపేట మరింత అభివృద్ధి పరిచేం దుకు గురువారం సీఎం కేసీఆర్ దృష్టికి పలు విషయాలను సభాముఖంగా చెప్పడం జరిగిం ది. అచ్చంపేటకు పాలిటెక్నిక్ కళాశాల, మహి ళల కోసం డిగ్రీ కళాశాల, నర్సింగ్ కళాశాల, పదర మండలం మద్దిమడుగు సమీపంలో కృష్ణా నదిపై వంతెన నిర్మాణం, దళితబంధు పథకాన్ని అచ్చంపేట నియోజకవర్గ మొత్తానికి ఇవ్వాలని సందర్భంగా ముఖ్యమంత్రిని కోరా రు. అదేవిధంగా బీసీ లోన్లు, గొర్రెల పంపిణీ, మైనార్టీ లోన్ల ను అధిక మొత్తంలో అచ్చంపేట ప్రజలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కొత్తగా మరో 3 మండలాలను ఏర్పాటు చేయాలని కోరారు. సభా వేదికపై సీఎం కేసీఆర్ ప్రసంగంలో ఉవ్వెత్తున హర్షధ్వా టాలు వ్యక్తం చేసిన ప్రజలు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడుతూ....వచ్చే నెల నవంబర్ 30న. దుమ్ములేవాలి మళ్లీ ఎమ్మెల్యేగా గువ్వల బాలరాజు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ప్రజలను కోరారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తా, అప్పర్ ఫ్లాట్ కి సాగు నీళ్లు తీసుకువచ్చే బాధ్యత నేనే తీసుకుంటా, రాష్ట్ర అభివృద్ధికి మీ అందరి సహకారం ఎల్లప్పుడూ ఉండాలన్నారు. రైతుబంధు అనేది దేశంలో పుట్టించింది కెసిఆరే అన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో మీరందరూ వస్తారని నేను అనుకోలేదు కానీ అచ్చంపేట ప్రజలు ప్రభంజనం సృష్టించారనీ సంతోషం వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు ను ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్, జడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎన్నికల ఇంఛార్జి ఇంతియాజ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతిని ధులు, కార్యకర్తలు తండుపతండాలుగా పాల్గొన్నారు.





## పదర బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు

# కాంగ్రెస్‌లో చేరిక

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 26:**

అచ్చంపేట నియోజకవర్గం పదర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జగపతి రాజు గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ గూటికి చేరడం జరిగింది. ఈ సందర్భంగా జగపతి రాజు మాట్లాడుతూ..... ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వైఖరి, ఆయన పనితీరు నచ్చక విసుకుచింది డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో పార్టీలో చేరానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఎల్లప్పుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వం బలపరుస్తూ ఆయన గెలుపు దిశగా ముందుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మరికొందరు గోలి శేఖర్, సింగపూర్ శ్రీను, పుణ్యమూర్తి శ్రీను లు పార్టీలో చేరారు.

# అన్నదాత రమేష్ పాటిల్‌కు అన్నదానం

**ఉమ్మడి మెదక్ ప్రతినిధి, భామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్)**

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం, రైకోడ్ మండలం పీపడుపల్లీలో దుర్గామాత మంది రానికి శికిలవిస్ కరణ బోనాల కు వచ్చినటువంటి భక్తులందరికీ అన్నదానం చేసిన రమేష్ పాటిల్ అన్నదాతకు సన్మానం చేయటం జరి గింది. కార్యక్రమంలో సర్పచ్ అనిల్ కుమార్ సుభాష్ పాటిల్ అంబు పాటి ల్ రామ్ పాటిల్ పన్ను పాటిల్‌పీరామ్ పాటిల్ సింగీతం బస్ లింగప్ప పీ వెంకట్రావు అమృత్‌రావు కె సంగమెస్ వర్ గుంటే అమృత్ వడ్ల రవి కే అనీల్ మారుతిరావు కపిల రాజు గ్రామ పెద్ద లు, గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగినది



## ఏపూరి సోమన్న

# ఆటాపాట

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రముగ్ధులను చేశారు. బహిరంగ సభ దద్దరిలే విధంగా తన ఆటపాట తో వచ్చిన ప్రజలను బిఆర్ఎస్ నేతలను చించేసే విధంగా పాటలు పాడారు. అదేవిధంగా గులాబీల జెండాలు రామకో అంటూ రామక్క టీం బృందం పాటలు పాడి ప్రతి ఒక్కరిని ఆకర్షించే విధంగా పాట పాడడం జరిగింది. తన పాటతో మరోసారి మన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజలు ఆశీర్వదించి ఓటు వేయాలని పాట ద్వారా తెలిపారు.









# వరి, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి: కలెక్టర్





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

జిల్లాలో వానాకాలం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, పత్తి కొనుగోలును పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి, మొక్కజొన్న, పత్తి కొనుగోలుకు, కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్యతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి, మొక్కజొన్న,పత్తి కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ వానాకాలం దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అవకాశం ఉన్నందున అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, పీఏసీఎస్ మరి కొన్ని మెప్మా ద్వారా ఏర్పాటు చేయడం కోసం ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. తూకం చేసే యంత్రాలు సిద్ధంగా ఉండాలని ధాన్యం సేకరణకు ఎన్ని లక్షల గన్ని బ్యాగులు అవసరం కాగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని లక్షల గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయం కావున మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలను పాటిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని లారీల ద్వారా గోడౌన్లలో, రైస్ మిల్లులలోకి తరలింపు సందర్భంలో లారీల ఓనర్లు, హమాలీల వ్యక్తిగత వివరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పత్తి కొనుగోలు విషయంలో కొనుగోలుకు ముందు ఉన్న నిల్వల నివేదికలను తెలియజేయాలని అన్నారు. పత్తి అమ్మదలుచుకున్న రైతులకు మిల్లులకు తీసుకురావాల్సిన పత్రాలను తెలియజేసేందుకు వీలుగా మిల్లులకు బయట వాల్ పోస్టర్స్ తో గానీ, రైతు వేదికలలో సమాచారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ పి.డి సన్యాసయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ ప్రసన్నారాణి, పౌరసరఫరాల మేనేజర్ సంధ్యా మిల్లర్ల యజమానులు, సి.సి.ఐ ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ భాద్యులు,తదితరులు పాల్గొన్నారు.



# సదాశివపేట్‌లో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం



**ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి నేటి ఫోకస్ న్యూస్**

సదాశివపేట పద్మశాలీల అభివృద్ధి కొరకై ఐక్యత కొరకై ఆత్మీ య సమ్మేళనము తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలకు ఒక ఎమ్మెల్యే సీటును మన సంగారెడ్డి నియోజకవర్గానికి కేటాయించడం ఈ తరుణంలో మన పద్మశాలీల ఐక్యతను చాటి చెప్పే అవసరము చాలా ఉన్నది కావున పద్మశాలి బంధువులంతా ఈ మీటింగ్ కు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగల రని సంగారెడ్డి నియోజకవర్గంలోని పద్మశాలి కుల భావంద వులందరూ తేదీ సమయము 29.10.2023 ఆదివారము ఉదయము.11-30 నిమిషములకు స్థలము శ్రీ దుర్గా గార్డెన్ నిజాంపూర్ రోడ్ సదాశిపేట ముఖ్య అతిథి గౌరవనీయులు శ్రీ చింత ప్రభాకర్ రాష్ట్ర చేనేత అభివృద్ధి సమస్త చైర్మన్ పాల్గొం టున్నారు. పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం కొరకై సదాశిపేట పట్టణంలో ఇంటింటికి గడపగడపకు వెళ్లి కరపత్రములను అందించి మనమంతా ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలని చేనేత సహకార సంఘము అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్( రాజు) ఈశ్వర మార్కండేయ దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ చిలివేరి రవికుమార్ కొంగరి ప్రభు చిలువరి వెంకటేశం సదాసిపేట పట్టణ యువజన సంఘం అధ్యక్షులు నేలం పని కృష్ణ రుమాండ్ల రాజు మేకల వీరప్ప చిలువరి మహేష్ బిజ్జ రాజు పాల్గొన్నారు



# 28న పాలకుర్తి శ్రీసోమేశ్వర ఆలయంలో దర్శనం నిలిపివేత

**పాలకుర్తి (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

మండల కేంద్రంలోని స్వయంభువు చండి క శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో ఈనెల 28న చంద్ర గ్రహణం సందర్భంగా దర్శనం నిలిపివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహ ణ అధికారి బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. శనివా రం మధ్యాహ్నం1:00 గంటలకు ద్వార బంధ నం చేసి గుడిని మూసివేసి దర్శనం నిలిపివే యనున్నట్లు చెప్పారు. శనివారం మధ్యాహ్నం 4గంటల తర్వాత యథావిధిగా భక్తుల దర్శనా నికి అనుమతి ఉండాలి, కాని గ్రహణం దృష్ట్యా 4 గంటల తర్వాత ఆలయానికి రావొద్దన్నారు. గ్రహణానికి పది గంటల ముందే ఆలయం మూసి ఉంచాలి.. తిరిగి ఆదివారం ఉదయం 6 గంటలకు ఆలయ ద్వారం తెరచి సంప్రోక్షణ, అభిషేకం, అర్చన అనంతరం ఉదయం 8 గంటలకు భక్తుల దర్శనానికి అనుమతి కల్పిస్తామని గమనించి సహకరించాలన్నారు.

# కుమార స్వామి కుటుంబానికి భద్రత కల్పించాలి

## మండలం కేంద్రంలోని వికలాంగుల జాయింట్ యాక్షన్



**చెన్నారావుపేట (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

కమిటీ నాయకులు ఎరుకల కుల సంఘనాయకులు చెన్నరావుపేట మండల కేంద్రానికి చెందిన పల్లకొండ కుమార స్వామి ఆహ్వానం మేరకు వెళ్ళి నర్సంపేట ఏసీపీ ఆదేశాల మేరకు ఇటీవల కబ్జాకు గురైన ఇంటి ఖాళీ జాగకు కొలతలు చేయించి అందరి సమక్షం లో హద్దు రాళ్లు పాతించటం జరిగింది. అనంతరం వి జేఏసీ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య మాట్లాడుతూ 23 రోజుల కిందట వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండల కేంద్రానికి చెందిన వికలాంగుడు, ఎరుకల కులానికి చెందిన పల్లకొండ కుమార స్వామి పై,వారి తల్లిదండ్రులపై అగ్రకులస్థులైన బీఆర్ఎస్ గూండాలు దారుణంగా దాడి చేసిన సందర్భంలో కుమార స్వామి దౌడ పండ్ల ఇరిగి రక్త స్రావం జరిగిన సంఘటనను సాధారణ సంఘటనగా భావించిన పోలీసులు ఎఫ్ఐఆర్ లో 323 కేసు నమోదు చేయడం అన్యాయమనీ తిరిగి అది హత్యా యత్నం కేసుగా పరిగణించి 323 కు బదులు సవరించి 307 సెక్షన్ నమోదు చేయాలని, వరంగల్ వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేగాకుండా దాడికి పాల్పడిన గూండాలను ఈ రోజు వరకు అరెస్ట్ చేయక పోవడమే కాక ప్రధాన నిందితుడు తప్ప మిగతా ముగ్గురుని అదుపులోకి తీసుకున్నప్పటికి వారి అరెస్ట్ చేసినట్లు చూపించక వదిలేయడం విచారకరమన్నారు. ఆ నలుగురు గూండాలు హైకోర్టు బెయిల్ తో ఊరేగుతుంటే కుమార స్వామికి ప్రాణభయమున్నదనీ, వారంతా భయపడుతున్నారని వెంటనే ఏసీపీ బాధ్యతగ కుమార స్వామి కుటుంబానికి అన్ని రకాల రక్షణ భద్రతలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగ సంఘ నాయకులు రాజు దేవర రమేశ్, నర్సయ్య, సురేష్,ఎరుకల కుల సంఘనాయకులు పాల్గొన్నరు.

# బీఆర్ఎస్‌కి గుడ్‌బై చెప్పిన పలువురు నేతలు

**ఉమ్మడి మెదక్ జిల్లా భామిని రఘుపతి నేటి ఫోకస్**

బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌కి హాయ్ చెప్పిన టిఆర్ఎస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలు ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ గూటికి చేరుకున్నా నాయకుల పేర్లు డాక్టర్ ఎంత తల సంగారెడ్డి మరియు ఏర్పుల జైరాబాద్ ప్యారారం చాకలి లక్ష్మణ్ మరియు వడ్ల శివకుమార్ మరియు ఎల్ శ్రీనివాస్ ఆరిట్యాల టిఆర్ఎస్ పని చేసిన ఉద్యమకారులు కలవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబరావ్ మరియు పిసిసి మెంబర్ కిషన్ జడ్పిటిసి యాదగిరి ఈ ఎక్స్ జెడ్పిటిసి రాజేందర్ పాటిల్ సాయిలు క్యాంపెయిన్ చోటు బాయ్ పీరియా నాయక్ వెంకట్రావు పెట్ మల్లప్ప గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఈశ్వరప్ప, జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.





# ముదిరాజులకు అండగా సీఎం కేసీఆర్

- రాజకీయంగాను ముదిరాజులకు సముచిత ప్రాధాన్యం
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

ముదిరాజ్ సామాజిక వర్గానికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ అన్నారు. తొర్రూర్ తో పాటు పలు ప్రాంతాల ముదిరాజ్ నాయకులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రగతి భవన్ లో రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముదిరాజులను ప్రగతి పథంలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘ నాయకులు మంత్రి కేటీఆర్ కు తెలిపారు. 119 నియోజకవర్గాల్లో ముదిరాజుల మద్దతు బీఆర్ఎస్ కు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా



బండా ప్రకాష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.354 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని, రూ.45 కోట్లతో 54 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేసిందన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా నాలుగు లక్షలకు పైగా ముదిరాజులు, మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు. సుమారు రూ. 26 వేల కోట్ల సంపద సృష్టి జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ. 7.60 కోట్లతో 784 అధునాతన ఫిష్ మార్కెట్లు ఏర్పాటయ్యాయని, ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. కోకాపేటలో ఐదుఎకరాల విస్తీర్ణంలో ఐదు కోట్లతో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించారని, 18 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యకార సభ్యత్వం, ఏటా ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రమాద బీమా రూ. ఆరు లక్షలకు పెంచిందని, మూడు నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లతో నూతన ముదిరాజ్ మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసిందన్నారు. మహిళా మత్స్యకారులకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ. 7.5 కోట్లు ఇచ్చిందని, కేవలం కేసీఆర్ పాలనతోనే ఇదంతా సాధ్యమైందనడంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్, మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

---



# ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం

- ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 26:**

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఉప్పల్ బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు మల్లాపూర్ లోని ఏఎన్నార్ గార్డెన్లో జరిగిన కార్యకర్తల విస్తృత సాయి సమావేశం లో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం సైనికుల పనిచేయాలని అదేవిధంగా మొదటినుండి మా కుటుంబం సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం మాకు అలవాటేనని ఎంతోమంది పేద విద్యార్థులు మంచి చదువు చదివి విదేశాలకు వెళ్లి ఉన్నతమైన చదువులు చదువుకోవాలని ఉన్న ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు నా సొంత ఖర్చులతో ఆ విద్యార్థులను విదేశాలకు పంపించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుకు చేశారు ఇదే కాకుండా ఆ పేద విద్యార్థులను తీసుకొని విమానాశ్రయం వరకు వెళ్లి వాళ్ళ లగేజ్ ని స్వయంగా నేనే మోసి వారిని విదేశాలకు పంపించిన ఘనత నాది అని అదేవిధంగా చెప్పుకుంటూ పోతే ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని ఆయన అన్నారు కెసిఆర్ ఆశీస్సులతో కేటీఆర్ అన్నదండలతో వంద పడకల ఆసుపత్రి కూడా తెచ్చిన ఘనత బండారి లక్ష్మారెడ్డిది అని ఈ సందర్భంగా ఆయన అన్నారు వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు అదేవిధంగా ఏ చిన్న కార్యకర్తకు ఆపద వచ్చినా ఆపదను ఆదుకొని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మీ సేవ చేస్తానని ఆయన అన్నారు ఉప్పల్ నియోజకవర్గంలోని గులాబీ జెండాను ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి రావుల శ్రీధర్ రెడ్డి రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శ్రీనివాస్ గుప్తా కార్పొరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్ దేవేందర్ రెడ్డి బొంతుశ్రీదేవి ప్రవీణ్ గీత ప్రభుదాస్ మరియు డివిజన్ అధ్యక్షులు మేకలు ముత్యం రెడ్డి సురుగు మహేందర్ రెడ్డి కాసం మైపాల్ రెడ్డి దప్పు గిరిబాబు పల్లె నర్సింగరావు డాక్టర్ చారి ముస్తాక్ వేముల సంతోష్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## టీజేఎస్‌లో చేరిన పీడీఎస్‌యూ

# మాజీ అధ్యక్షుడు దర్గయ్య

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

తెలంగాణ జన సమితి పార్టీలో పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, బంజారా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య దర్గయ్య జగన్ నాయక్ తెలంగాణ జన సమితి టీజేఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిసాల రాజేష్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలం కొల్లన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు, ఉద్యమకారుడు తమ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో నుంచి పదవి అప్పజేస్తామన్నారు. దర్గయ్య మాట్లాడుతూ గత16 సంవత్సరాలుగా విద్యార్థి



సమస్యలతో పాటు వివిధ సమస్యలపై అనేక పోరాటాలు చేశానన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ జన సమితి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

---

## ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలు

# పక్కాగా రికార్డు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి కె.శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్ తో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం.సి.సి నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలక్షన్స్ సందర్భంగా ఎన్నికల కోడ్ నియమాలను పాటిస్తూ ప్రచారాల యొక్క అనుమతుల పై రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే సభలు, ఇంటింటి ప్రచారాలు, బైక్ ర్యాలీలు యొక్క ఖర్చుల వివరాలను ఫీల్డ్ లెవల్ అధికారులతో, విజిలెన్స్ నోడల్ అధికారులతో పక్కాగా రికార్డు చేయించాలని, పోలీసు అధికారులు ద్వారా అనుమతులు ఏమైనా ఉంటే వాటిపై అదేవిధంగా సువిధ ద్వారా ఇచ్చే అనుమతుల యొక్క షెడ్యూల్ వివరాలు నోడల్ అధికారులు సిబ్బందితో ఆధారాలతో ప్రతీ రోజు రికార్డు చేయించాలన్నారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, వ్యయ పరిశీలక నోడల్ అధికారి ఖుర్షీద్, సహాయ వ్యయ పరిశీలక అధికా రులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ నోడల్ అధికారులు పాల్గొన్నారు.



---




## నామినేషన్ ప్రక్రియపై అవగాహన

# పెంపొందించుకోవాలి

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్) అక్టోబర్ 26:**

త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో చేపట్టే నామినేషన్ ప్రక్రియ పై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన పెంపొందించుకోవాలనీ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారీ కె.శశాంక అన్నారు. కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ లో నామినేషన్ దాఖలు ప్రక్రియ, స్క్రుటినీ, ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపు విధి విధానాలపై రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లా నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు నామినేషన్ ప్రక్రియ స్క్రుటినీ, ఉపసంహరణ మరియు గుర్తుల కేటాయింపు లపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ దాఖలు ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయాలన్నారు. నామినేషన్ దాఖల సమయంలో అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ లో ఎలాంటి బ్లాంక్ లేకుండా చూసుకోవాలి అన్నారు. సమావేశంలో మహబూబాబాద్, తొర్రూర్ ఆర్వో లు ఎల్.అలివేలు, నరసింహారావు, ఎలక్షన్ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ ,తదితరులు పాల్గొన్నారు.